
# శ్రీమద్భాగవత ప్రశ్నోత్తర మాలిక




## "శ్రీ గురుభ్యో నమః" విద్యార్థిని విద్యార్థుల సేకరణ

## www.gurujnanam.org

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

# విషయ సూచిక


| CD# | | Page |
|---|---|---|
| 1.1 | | |
| | ఉపోద్ఘాతం | 1 |
| | పరమాత్మ స్వరూపం | 3 |
| | కలి ప్రభావము - భాగవత శ్రవణము | 5 |
| | సప్తాహ ప్రాముఖ్యము (ఆత్మ దేవుడు - గోకర్ణుడు - దుంధుమారుడు కథ ఆధారముగా) | 8 |
| 1.2 | | |
| | భాగవత స్వరూపం, స్వభావం | 13 |
| | సూత పౌరాణికుని రాక మరియు శౌనకాది మునుల తో సంభాషణ ప్రారంభించుట | 15 |
| 1.3 | | |
| | భగవంతుడి అవతారాలు | 19 |
| | శ్రీకృష్ణ నామమే ప్రధాన సాధనం | 21 |
| 1.4 | | |
| | భగవంతుడి దర్శనం | 25 |
| | గోమాత మరియు వృషభం సంభాషణ , పరీక్షిత్ రాజు పరిపాలన మరియు కలి ప్రభావం | 28 |
| 1.5 | | |
| | శుక యోగీంద్రులు మరియు పరీక్షిత్ సంభాషణ - మోక్ష సాధన | 36 |
| | చతుశ్శ్లోకీ | 39 |


Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

# ఉపోద్ఘాతం



1.భాగవతం ఎవరు ఎవరికి చెప్పారు?

జ. నారాయణుడు భాగవతవిద్యను బ్రహ్మదేవుడికి; బ్రహ్మదేవుడు నారదునికి, నారదుడు వ్యాసునికి; వ్యాసుడు శుక యోగికి చెప్పారు.

2. భాగవత విభజన ఏమిటి?

జ. 12 స్కంధాలు; 332 అధ్యాయాలు; 18000 శ్లోకాలు.

3.భాగవత కల్పవృక్షం యొక్క ఫలం ఏమిటి?

జ. మోక్షం ఫలం.

4.భాగవతాన్ని ఏ విధముగా వినాలి?

జ. భాగవతాన్ని ఉపదేశంగా వినాలి, ఉపన్యాసముగా కాదు. మంత్రోపదేశముగా వినాలి. శ్రవణ దీక్ష సమయములో తాత్కాలిత సన్యాసం స్వీకరించాలి, అంటే లోక వాసనలు విడిచిపెట్టడం.

5.భాగవతాన్ని పరమహంస సంహిత అని ఎందుకు అంటారు?

జ. భాగవతం యోగభాష, కొన్ని కొన్ని ఘట్టాలలో సమాధి భాష కూడా, దీనిని అందుకోవాల్సిన వారు పరమహంసలే. వేదాంత విద్య తానై వున్నవారు శుకులు, అందుకనే వ్యాసులవారు శుకులకు బోధించారు. ఆ పరమహంస శుక యోగీంద్రులు చెప్పారు కాబట్టి భాగవతం పరమహంస సంహిత, మోక్ష సంహిత.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose




6.వ్యాసమహర్షి ప్రధాన శిష్యుల పేర్లు ఏమిటి?

జ. పైలుడు, జైమిని, వైశంపాయనుడు, సుమంతుడు.

7.భాగవత శ్రవణము దేనికి?

జ. సత్య రూపుడైన బ్రహ్మమును తెలుసుకొనడానికి.

8.తెలుగు భాషలోకి భాగవతాన్ని అనువదించిన వారు ఎవరు?

జ. బమ్మెర పోతనామాత్యుడు.

9.భాగవత భాష్యాలలో అందరు అంగీకరించిన భాష్యం ఏది?

జ. శ్రీధరాచార్యుల వారిది, ఆయన నృసింహ ఉపాసకులు.

10.భగవంతుని గురించి చెప్పిన ఒకే పదం ఏమిటి?

జ. "సత్యం పరం", ప్రపంచాన్ని విడిచి పెట్టి,
సత్యమైన, పరమోత్కృష్టమైన పరమాత్మని తెలుసుకో.

11. అనువృత్తం, వ్యావృత్తం అంటే ఏమిటి?

జ. అనువృత్తం -పరిమితం కానిది; వ్యావృత్తం- వ్యాపించి వున్నది.

12. భాగవతం అంటే వివరణ?

జ. వాసుదేవ జ్ఞానం తెలుసుకోవడమే భాగవతం.
సృష్టి, స్థితి, లయలు ఎవరినుంచి కలుగుతున్నాయో అతడే బ్రహ్మము. భగవంతునికి సంబంధించినవారు భాగవతులు, భగవంతుడు ఉన్నాడు అన్న సత్యం చెప్పేవారు భాగవతులు. భగవంతునికి సంబంధించినది భాగవతం. బ్రహ్మము తప్ప అన్యం లేదు, సర్వము ఆతని దివ్యకళామయం. సత్, చిత్, ఆనందమే భగవంతుడు.

# పరమాత్మ స్వరూపం

13.శూరులు అని ఎవరిని అంటారు?

జ. మంత్రములు దర్శించిన పండితులని.

14.పరమాత్మ ఎవరు?

జ. సృష్టి, స్థితి, లయలకు కారణమైన వాడు, కా ని వాటి వికారాలు ఏమి తనకు అంటనివాడు.స్వయం ప్రకాశకుడు, పరమాత్మ అధిష్ఠాన సత్యం.

15.వాసుదేవుడు ఎవరు?

జ. సత్ చిత్ స్వరూపుడు.



16. భగవంతుని గురించి చెప్పేది ఏది?

జ.భాగవతం.

17.భాగవతులు అని ఎవరిని అంటారు?

జ. భగవంతుని తెలుసుకున్న వారు, మాయకు లొంగి భగవంతుని ఆశ్రయించి మాయనుంచి బయటపడిన వారు, భగవంతుడే కావాలి అని అనుకునే వారు భాగవతులు.

18.భాగవతం అంటే ఏమిటి?

జ. భగవంతునికి భాగవతులకి మధ్య ఉన్న సంబంధమే భాగవతం.

19.భగవంతుడిని తెలుసుకోడానికి ఎన్ని ఆధారాలు వున్నాయి? అవి ఏవి?

జ. రెండు ఆధారాలు .ఒకటి భగవంతుని అవతారాలు రెండు భాగవతుల చరిత్రలు.

20.భగవంతుని అవతారం అంటే ఏమిటి?

జ. అవ్యక్తం అయిన పరమాత్మ మనకి అందుబాటులోకి దిగి రావడానికి వ్యక్తమవ్వడం; భగవంతుడు తనని తాను తెలియచేయడానికి చేసిన పనులు (లీలలు) ఆధారాలు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

21.భాగవతుల చరిత్రలు ఏమిటి?

జ. భగవంతుడే కావాలి అని ఆరాధించే వారి బ్రతుకులు.

22.పరమాత్మ బ్రహ్మ గారికి చెప్పిన భాగవతం ఎన్ని శ్లోకాలు? అవి ఏవి?

జ. నాలుగు శ్లోకాలు.

1) అహమేవాసమేవాగ్రే నాన్యద్యత్సదసత్పరమ్ పశ్చాదహం యదేతచ్చ యోఽవశిష్యేత సోఽస్మ్యహమ్

2) ఋతేఽర్థం యత్ప్రతీయేత న ప్రతీయేత చాత్మని తద్విద్యాదాత్మనో మాయాం యథాఽఽభాసో యథా తమః

3) యథా మహాన్తి భూతాని భూతేషూచ్చావచేష్వనుప్రవిష్టాన్యప్రవిష్టాని తథా తేషు న తేష్వహమ్

4) ఏతావదేవ జిజ్ఞాస్యం తత్త్వజిజ్ఞాసునాఽఽత్మనః అన్వయవ్యతిరేకాభ్యాం యత్స్యాత్సర్వత్ర సర్వదా.

23.భాగవతం మన వరకు ఎలా వచ్చింది?

జ. భగవంతుడి నుంచి బ్రహ్మ గారికి, బ్రహ్మ గారి నుంచి నారదునికి, నారదుడునుంచి వ్యాసునికి , వ్యాసులవారినుంచి మనవరకు వచ్చింది.

24. భాగవతం ఎన్ని వేలశ్లోకాలు?

జ. 18 వేల శ్లోకాలు.

25.భాగవతం వినడం వల్ల ఏమి అవుతుంది?

జ. మోహక్షయం అవుతుంది.

26. మోహక్షయం అయితే ఏమవుతుంది?

జ. మోక్షం వస్తుంది.

27.గురువుగారు చెప్పిన నాలుగు మంత్రాలు ఏమిటి?

జ. 1. శ్రీ భగవతే వాసుదేవాయ నమః

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

2. శ్రీ కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ నమః

3. నమో భగవతే తుభ్యం వాసుదేవాయ ధీమహి ప్రద్యుమ్నాయ అనిరుద్ధాయ నమః సంకర్షణాయచ

4. వనమాలి గదీ శార్ఙ్గీ శంఖీ చక్రీ చ నందకీ శ్రీమాన్ నారాయణో విష్ణుః వాసుదేవోభి రక్షతు.

## కలి ప్రభావము - భాగవత శ్రవణము

28. భాగవతం వినడానికి చెప్పడానికి ఏది ముఖ్యమైనది?
జ. భక్తి అనే ధాతువు.

29.భాగవతం ఎలా వినాలి?
జ. కేవలం పరమాత్మను ఆరాధించుకోవాలనే తపనతో భాగవతం వినాలి.

30. భాగవత కథను వినే ముందు ఏమి తెలుసుకోవాలి?
జ. భాగవత మాహత్యం.

31.భాగవత మాహత్యం లో ఏమి తెలుపబడుతుంది?
జ. స్వరూపం, స్వభావం తెలుపబడుతుంది.

32. భాగవతం ఏఏ పురాణాలలో చెప్పబడినది?
జ. పద్మ పురాణం, స్కంద పురాణం మరియు ఇతర పురాణములలో.

33.భాగవతము అని ఏ శాస్త్రాన్ని అంటారు?
జ. గాయత్రి మంత్ర తత్త్వం, వృత్రాసుర సంహారం, హయగ్రీవ బ్రహ్మ విద్య మొదలగు లక్షణము కలిగిన గ్రంధమును భాగవతము అంటారు.

34.ఏఏ ఋషులు ఎవరిని ప్రశ్నించారు?
జ. శౌనకాది మహర్షులు, సూత మహర్షిని ప్రశ్నించారు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

35.శౌనకాది ఋషుల ప్రశ్నలు ఏమిటి?

జ. 1) భక్తి జ్ఞాన వైరాగ్యములతో కూడిన వివేకం దేని వలన  వృద్ధి చెందుతుంది?  2) వైష్ణవులు దేనివల్ల మాయా మోహమును పోగొట్టుకుంటారు? 3) ఈ ఘోర కలిలో జీవుని శుద్ధి చేయుటకు ఏది ఉపయుక్తము? 4) కష్టములతో బాధపడుతున్న జీవుడిని శుద్ధి చేసే మార్గం ఏది? 5) సుఖ కరమైనది పవిత్ర మైనది అయిన శ్రీకృష్ణ భక్తి ని వృద్ధి చేసే సాధన ఏమిటి?

36.కలియుగంలో మానవుల స్వభావము ఎలా ఉంటుంది?

జ. అసురత్వముతో నిండి ఉంటుంది.

37. సూత పౌరాణికుడు కలి యుగములో ఏది, ఎలా రక్షిస్తుంది అని చెప్పారు?

జ.కలియుగంలో భాగవత శాస్త్రము కాల సర్పము నుంచి రక్షించే శాస్త్రము. ఇది భక్తి జ్ఞాన వైరాగ్యములను కలగించి కృష్ణ భక్తిని వృద్ధిచేసి ఆనందమును అందించును.

38. దేవతలు శుక యోగీంద్రుని ఏమి ఇవ్వమని అడి గారు?

జ. అమృతమునకు బదులుగా భాగవతమును అడి గారు.

39. భాగవత స్వరూపము ఏమి?

జ. భాగవతము కేవలం భగవంతుని రూపమే.

40. ఉద్ధవునికి శ్రీ కృష్ణుడు తన అవతార సమాప్తి సమయములో ఏమి చెప్పెను?

జ. నా సమగ్ర రూపమును భాగవతామృత సముద్రంలోఉంచుతున్నాను. భాగవతమే భగవంతుడు.

41. భాగవతము ఎలాంటి స్పృహతో వినాలి?

జ. భాగవతము వినేటప్పుడు శబ్ద రూపమైన భగవానుడు మనకు అనుభవానికి వస్తున్నాడు అనే స్పృహతో వినాలి.

42. భాగవతము మొదటి స్కందము దేనితో పోల్చబడినది?

జ. ప్రధమ స్కంధం కృష్ణుడి పాదము లో పోల్చబడినది.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

43. నారద మహాముని ఎవరిని ఎక్కడ కలిశారు?


జ. విశాల (బదరి) క్షేత్రం లో నారదులు సనక సనంద, సనత్కుమార సుజాత మహర్షులను కలిసారు.

44. నారదులు ఋషులను విచారంతో ఏమి అడిగిరి?

జ. నారదులవారు కలి ప్రభావము చెప్పి తరించు మార్గమును అడిగారు.

45. భక్తి మాతకు పిల్లలు ఎవరు?

జ. జ్ఞాన వైరాగ్యములు.




46. ముక్తి కాంత ఎవరికి దాసి?

జ. భక్తి మాతకు.

47. కలి ప్రవేశించినపుడు ముక్తి ఎక్కడకు వెళ్ళిపోయింది?

జ. వైకుంఠమునకు.

48.ఏ ప్రదెశము యొక్క మట్టి తగిలితే భక్తి కలుగుతుంది?

జ .బృందావనం మట్టి తగిలితే భక్తి కలుగుతుంది.

49.కలి ప్రవేశిస్తే రాజు నియంత్రించాడు కానీ కలి ప్రవేశిస్తే దైవం ఎందుకు నియంత్రించ లేదు?

జ. కలి యుగములో కేవలం హరి కీర్తన వలన సులభముగా తరించగలము కనుక.

50. కలియుగములో ఏమి నశిస్తాయి?

జ. తపస్సు, శౌచము, దయ.

51. భక్తి మాత దుఃఖం పోగొట్టడానికి ఋషులు నారదునికి పరిష్కారం ఏమి చెప్పిరి?

జ. బ్రహ్మదేవుని దగ్గర తెలుసుకొన్న చతుశ్లోక సమన్వితం .అదే భాగవతం. వ్యాస దేవుడు దానిని 18000 శ్లోకములతోనూ, 12 స్కందములతోనూ విస్తారం చేసారు. ఈ సమస్యకు పరిష్కారం భాగవతము మాత్రమే అని చెప్పారు.

52.గురువు గారు ఉటంకించిన భగవత్ తత్త్వం తెలిసి భాగవతం చెప్పే మహా పండితులు ఎవరు?

జ. రస లంపటులు నారాయణ తీర్థులు, శంకరులు, అఖండనాథ్ స్వామి మొదలగు వారు.

## సప్తాహ ప్రాముఖ్యము (ఆత్మ దేవుడు - గోకర్ణుడు - దుంధుమారుడు కథ ఆధారముగా)

53. భాగవత సప్తాహ దీక్ష ఎందుకు చేయాలి?

జ. ఎందుకంటే, ఈ 7 రోజులైనా మనల్ని మనము నిగ్రహించుకుని వింటాము కనుక.

54. కలియుగములో సప్తాహ దీక్ష ఎందుకు చెప్పబడినది?



జ. 1) కలియుగములో చిత్త వృత్తులను నిరోధించడము కష్టము

2) నియమాచరణము కష్టము,

3) నియమములు సరిపోవు

4) శ్రద్ధ సన్నగిల్లుతుంది

5) ఆరోగ్యము సహకరించదు

6) అందుకే సప్తాహ దీక్ష చేసిన అనంత ఫలము ఇవ్వబడును.

55. సప్తాహ దీక్ష అంటే ఏమిటి / ఎలా చేయాలి?

జ. అంటే ఏడు అహో రాత్రులు.అహో - పారాయణ పగలు చేయవలెను. రాత్రి - పగలు పారాయణ చేసిన దానిని రాత్రి మననము చేయవలెను.

56. సప్తాహ దీక్ష వలన దొరుకు ఫలము ఎట్టిది?

జ. తపస్సులో గానీ, యోగములో గానీ, సమాధిలో గానీ లభించని ఫలము సప్తాహ దీక్షతో లభించును.

57. భాగవత రస లంపటులైన జీవన్ముక్తుల పేర్లు ఉదాహరణ?

జ. నారాయణ తీర్థులు, శంకరులు, మధుసూదన సరస్వతి, అఖండానంద సరస్వతి మహారాజ్.


58.  సనక సనందనాదులు తెల్పిన సప్తాహ శ్రవణ గొప్పతనము ఏమిటి?
జ. సప్తాహ శ్రవణము యజ్ఞము కంటే, వ్రతము కంటే, తపస్సు కంటే, తీర్థ సేవనం కంటే, యోగము కంటే, ధ్యానము కంటే, జ్ఞానము కంటే గొప్పది.

59. ద్వాపర యుగాంతములో భగవానుడు తన తేజస్సును ఎక్కడ నిక్షిప్తము చేసినాడు?
జ. భాగవతము లో -   ఇది ప్రత్యక్షమైన భగవానుని వాఙ్మయము.

60.సనక సనందనాదులు భాగవత సప్తాహ శ్రవణము చేసినప్పుడు వున్నవారు ఎవరు?
జ. నారద మహాముని, ఇతర మహర్షులు, భక్తి దేవి, జ్ఞాన వైరాగ్యములు అనే వృద్ధ శిశువులు.

61. సనక సనందనాదులు భాగవత సప్తాహము ప్రారంభించగానే ఏమి జరిగినది?
జ. జ్ఞాన, వైరాగ్యములు యువకులై లేచి కూర్చున్నారు.

62. ఈ కథ యొక్క సారాంశము ఏమిటి?
జ. శ్రద్ధలో భాగవతమును తదేక దీక్షతో వినడము వలన జ్ఞాన, వైరాగ్య యుతమైన పుష్ఠి కలిగిన భక్తి లభిస్తుంది.



63. భాగవతము చెప్పేది ఏమిటి?
జ. జ్ఞాన, వైరాగ్య యుతమైన భక్తి.

64. భాగవత కథ పూర్తవగానే ఎవరు వచ్చారు?
జ. నారాయణుడు భాగవతోత్తములతో (ప్రహ్లాదుడు, నారదుడు, మొదలగు వారు) కలసి వచ్చారు.

65. అలా వచ్చిన నారాయణుని రూప వర్ణన?
జ. త్రిభంగి ఆకృతిలో, మురళిని మ్రోగిస్తూ, నీల మేఘశ్యాముడై, పీతాంబరం ధరించి, మనోహరుడైన పరమాత్మ చిన్మూర్తి అక్కడ ప్రత్యక్షమైనది.

Copyright@gurujnanam.org
Disclaimer: This document is not for commercial purpose

66. ఆత్మదేవుడు ఎవరు?

జ. తుంగభద్రా నదీ తీరంలోని ఒక పండిత విప్రుడు.

67. ఆత్మదేవుని దుఃఖమునకు కారణము ఏమిటి?

జ. వివాహమై చాలా కాలము గడిచినా కూడా సంతానము లేక అతడు దుఃఖితుడుగా ఉండెను.

68. యతీశ్వరుడు ఆత్మదేవునికి చేసిన హితబోధ ఏమిటి?

జ. ఆత్మదేవునికి ఏడు జన్మల వరకు సంతాన యోగము లేదనియు, కనుక, ప్రారబ్ధమును అనుభవించి కర్మ క్షయము చేసుకోవలసినదని హితబోధ చేసెను.

69. యతీశ్వరుడు ఆత్మదేవుని ఏవిధముగా అనుగ్రహించెను?

జ. యతీశ్వరుడు తన తపఃశక్తితో ఒక ఫలాన్ని సృష్టించి, ఆత్మదేవునికి ఇచ్చి అతని భార్యను ఈ ఫలాన్ని తినమని అప్పుడు సంతానము కలుగునని చెప్పెను.

70. యతీశ్వరుడు ఇచ్చిన ఫలం తీసుకున్నాక పాటించవలసిన నియమములు ఏమిటి?

జ. ఆత్మదేవుని భార్య ఒక సంవత్సర కాలము సత్యము, శౌచము, దయ, దానము, ఏకభుక్తము అను నియమములు పాటించిన, సత్సంతానము కలుగును.

71. ఆత్మదేవుని భార్య యొక్క దుష్టత్వము ఎట్టిది?

జ. ఆత్మదేవుని భార్య దుష్ట వనిత

1) నియమ పాలన కష్టము మరియు సౌందర్యము దెబ్బతినునని సంతానము వద్దనుకొని, తన చెల్లెలు పుత్రుని తన పుత్రునిగా చెప్పనెంచెను.2) యతీశ్వరుడు ఇచ్చిన ఫలము తన ఇంటిలోని ఆవుకు తినిపించి, ఆమె ఒక సంవత్సరము పుట్టినింటికి వెళ్లెను.

72. ఆత్మదేవుని పిల్లలు ఎవరు?

జ. 1) ఆత్మదేవుని భార్య కుమారుడు - దుంధుమారుడు

2) ఆత్మదేవుని ఇంటనున్న గోవుకు పుట్టిన కుమారుడు - గోకర్ణుడు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

73. గోకర్ణుడనగా ఏమిటి?

జ. ఎల్లప్పుడూ శాస్త్ర వాక్యాలు, శృతి వాక్యాలు వినేవాడు అని అర్ధము.

74. గోకర్ణుడు ఎట్టివాడు?

జ. చక్కగా విద్యలు నేర్చుకొనెను.

75. దుంధుమారుడు ఎట్టివాడు?

జ. దుంధుమారుడు వ్యసనములకు అలవాటు పడెను.

76. గోకర్ణుడు ఆత్మదేవుని ఏవిధముగా ఓదార్చెను?

జ. 1) దుఃఖము సంసార లక్షణము 2) సుఖము లభించునది ఇద్దరికి మాత్రమే (i)విరక్తునకు (ii) ఏకాంత జీవనాన్ని ఆశ్రయించిన మునికి.

77. గోకర్ణుడు ఆత్మదేవునకు చేసిన ఉపదేశము ఏమిటి?

జ. 1) అస్థి, మాంస, రుధిరములతో కూడిన దేహమే నేనన్న భ్రాంతి విడిచిపెట్ట వలెను

2) నాది అనుకున్న జాయా సుతాదులన్న మమత్వాన్ని విడిచిపెట్టు వలెను

3) వైరాగ్య రాగ రసికుడవై, భక్తి నిష్ఠుడవై సత్పురుషులను ఆశ్రయించు వలెను

4) ఇతరుల దోషగుణాల చింతన మాని భగవత్ రసాపానము నిరంతరము చేసి తరించవలెను.

78.దుంధుమారుని దుర్మార్గములు ఎట్టివి?

జ. దుంధుమారుడు సుఖపడడం కోసము వ్యసనములు, వ్యసనములకు దోపిడీలు చేసెను. ఐదుగురు వేశ్యలను తెచ్చి ఇంటిలో పెట్టుకొనెను.

79. దుంధుమారునికి ఎట్టి గతి పట్టెను?

జ. ఐదుగురు వేశ్యలు అతనిని భయంకరముగా చంపివేసిరి.

80. దుంధుమారుడు, గోకర్ణునికి ఏవిధముగా కనపడెను?

జ. దుంధుమారుడు, వాచ్య రూపధారుడైన ప్రేత రూపములో, విముక్తి లేక, దుఃఖితుడై గోకర్ణునికి కనపడెను.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose



81.గోకర్ణుడు, ధుంధుమారుని విముక్తికై ఎవరిని ప్రార్థించెను?
జ. గోకర్ణుడు, సూర్య భగవానునికి అర్ఘ్య ప్రదానము చేసి, ధుంధుమారుని విముక్తికై పరిష్కారము కొరకు అర్థించెను.

82.సూర్య భగవానుడు చెప్పిన పరిష్కారము ఏమిటి?
జ. ధుంధుమారుని విముక్తికై శ్రీమద్భాగవత సప్తాహము చేయమని చెప్పెను.

83. ఈ సప్తాహము జరుగు సమయములో ధుంధుమారుని ప్రేతము ఎక్కడ వున్నది?
జ. ధుంధుమారుని ప్రేతము ఒక 7 కణుపుల వెదురుతో ప్రవేశించి, 7 రోజులూ సప్తాహము చాల జాగ్రత్తగా విన్నది.

84. ధుంధుమారునికి ఏవిధముగా విముక్తి లభించినది?
జ. ఈ సప్తాహ సమయములో, ప్రతి రోజూ ఒక వెదురు కణుపు పగిలి, ఏడు రోజుల సప్తాహములో 7 కణుపులు పగిలి, దివ్య విమానంలో, దివ్య దేహముతో, అందరికి నమస్కరించి ధుంధుమారుడు ఉత్తమ లోకాలకు వెళ్లిపోయెను.

## భాగవత స్వరూపం, స్వభావం

85.గురువుగారు భాగవతము లోని ఏ శ్లోకాన్ని, వృక్షమంతా విత్తనంలో ఉంది అని చెప్పారు?
జ. మొదటి శ్లోకం, "జన్మాద్యస్య" శ్లోకం.

86. సృష్టి, స్థితి లయలకు ఎవరు కారణము?
జ. భగవంతుడు.

87.భాగవతమును మొదట ఎవరు అందించారు?
జ. నారాయణుడు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

88.అందరిలో వసించువాడు, స్వయం చైతన్య స్వరూపుడు ఎవ్వరు?

జ. శ్రీ కృష్ణ పరమాత్మ.

89.ప్రతి పదార్ధములో ఎన్ని తత్త్వాలు ఉంటాయి?

జ. మూడు. 1.జలము 2. తేజస్సు 3. పృథ్వి.



90.ఏది శాశ్వతము? ఏది మాయ?

జ. పరమాత్మ శాశ్వతము; జగత్తు మాయ.

91.సర్వ వ్యాపకుడు ఎవరు?

జ. శ్రీ కృష్ణ పరమాత్మ.

92.కొమ్మ మీద చంద్రుడులో ఎవ్వరు జగత్తు? ఎవరు పరమాత్మ అని గురువు గారు చెప్పారు?

జ. చెట్టు కొమ్మ జగత్తు, చంద్రుడు పరమాత్మ.

93. సాధకుడు ఎలా ఉండాలి?

జ. యోగిలా.

94.మొదటి మహాముని ఎవ్వరు?

జ. నారాయణుడు.

95. మనం తీసుకునే ఆహారం ఏవిధంగా మార్పుచెందుతుంది?

జ .అగ్ని లక్షణం వాక్కుగానూ, జలం ప్రాణము గానూ, అన్నము మనస్సుగానూ మారుతుంది.

96. అంతటా వ్యాపించిన పరమాత్మకి ఎన్ని లక్షణాలు ఉంటాయి? ఏవి?

జ. రెండు. అవి - సత్, చిత్. మిగిలినవి జడములు.

97. భాగవత ధర్మం ఎటువంటిది?

జ. కపటము లేనిది, ఫలాకాంక్ష లేనిది.

98. శివం అనగా ఏమి?

జ. త్రిగుణాతీత స్థితి అదే మోక్షం.



99. తాపములు ఏన్ని? అవి ఏవి?

జ. తాపములు 3. అవి ఆదిభౌతిక, ఆదిదైవిక, ఆధ్యాత్మికములు.

100. కృష్ణ పరమాత్మ చెబితే భగవద్గీత, చేస్తే భాగవతం అంటే అర్ధం ఏమిటి?

జ. భగవద్గీతలో స్వామి ఏది చెప్పారో అదే భాగవతమున చేసి చూపారు; భగవద్గీత – సిద్ధాంతం; భాగవతం –దృష్టాంతం.

101.శూరులు అనగా ఎవరు?

జ. ఇంద్రియములను అంతర్ముఖము చేసినవారు.

102. శుశ్రూష అనగా ఏమి?

జ.అనేక జన్మల పుణ్య ఫలముగా కలిగే వినాలనే తపన.

103.వేదానికి అంతం ఏమిటి?

జ. ఉపనిషత్తులు.

104.పిబత భాగవతం అంటే ఏమిటి?

జ. జ్ఞాన భక్తి రస స్వరూపం.

105. శౌనకాది మునులు చేసినయాగం పేరేమి? ఎందుకు చేసారు?

జ. దీర్ఘ సత్ర యాగం, పరమాత్మ కోసం లోక కల్యాణం కోసం చేసారు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

# సూత పౌరాణికుని రాక మరియు శౌనకాది మునులతో సంభాషణ ప్రారంభించుట



నైమిశారణ్యం లో లలిత దేవి

106. శౌనకాది మునులు ఏ యాగం ఎక్కడ చేశారు?
జ. సత్ర యాగం, నైమిశారణ్యం లో.

107. ఎవరిని ఉద్దేశించి ఈ యాగం చేశారు?
జ. స్వర్గం, అనగా దుఃఖ రహిత స్థితి, జ్ఞానం మరియు లోక క్షేమం కోసం.

108. సత్ర యాగం జరుగుతుండగా అక్కడికి ఎవరు వచ్చారు?
జ. సూత పౌరాణికుడు వచ్చారు.

109.సూత పౌరాణికుడిని శౌనకాది మునులు ఏమి అడిగారు?
జ. ధర్మ శాస్త్రాలన్నిటి లో మానవులకు ఖచ్చితమైన శ్రేయస్సు ఏది నిర్దేశించింది? శ్రేయస్సు కలిగించే శాస్త్ర సారం ఏది? ఏ పరమాత్మ యొక్క అవతారాల గురించి వినడం వల్ల తరిస్తాము? సత్ - చిత్ నామ రూపాలు ఏమి ఉన్నాయి? కృష్ణుడు గురించి చెప్పమని అడిగారు? ఆయన అవతారం ఎలా ధరించాడు, ఏమి లీలలు చేసాడు, ఆయన అవతారం చాలించిన తరువాత ధర్మం ఎవరిని ఆశ్రయించి ఉంది? అని అడిగారు.

110. ఈ ప్రశ్నలు ఎవరి కోసం అడిగారు?
జ. కలి యుగంలోని వారి కోసం అడిగారు.

111. పరమాత్మ అసలు స్వరూపం ఏది? జీవులను ఉద్ధరించడానికి ఆయన ఏమి చేస్తారు?
జ. పరమాత్మ పరిపూర్ణ సత్ - చిత్ స్వరూపుడు. జీవులను ఉద్ధరించడానికి దివ్య నామములు, దివ్య రూపములు స్వీకరించి మానుష రూపంలో అవతారం ధరించి వస్తాడు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

112. శౌనకాది మునుల ప్రశ్నలు విని సూత పౌరాణికుడు ఏ అనుభూతి పొందారు?
జ. ఒళ్ళు పులకించేలా కథ చెప్పగల మహర్షికి ఒళ్ళు పులకించిందిట.

113. సూత పౌరాణికుడు శౌనకాది మునుల ప్రశ్నలకు సమాధానం ఎలా మొదలుపెట్టారు?
జ. "నా తెలివి తేటలతో నేను చెప్పలేను" అని ప్రార్ధన లో మొదలుపెట్టారు.

114. సూత పౌరాణికుడు ఎవరిని ప్రార్ధన చేసి భాగవతం చెప్పడం ప్రారంభించారు?
జ. శుక మహర్షికి.

115. భాగవతానికి మరొక పేరు ఏమిటి? దాని ప్రయోజనములు ఏమి?
జ. ఆధ్యాత్మ దీపం. బ్రహ్మ తత్త్వం కలిగించుట మరియు "తమోంధం" - తమస్సు, అంధత్వం రెండిటిని పోగొట్టడం.

116. సూత పౌరాణికుడు భాగవతం ఎక్కడ విన్నారు?
జ. శుక యోగీంద్రులు పరీక్షిత్ మహారాజుకి చెబుతున్న సభ లో సూతుల వారు కూడా కూర్చున్నారుట.

117. భాగవతం మహా గ్రంథం లో ఎన్ని భాగవతాలు కనపడతాయి? అవి ఏవి? ఎవరు ఎవరికీ చెప్పారు?
జ. నాలుగు భాగవతాలు కనిపిస్తాయి.
1. చతుశ్లోకీ భాగవతం - నారాయణుడు చెబుతాడు
2.సూతుల వారు సారాంశ మైన భాగవతం చెబుతారు.
3. శుక యోగీంద్రుడు సారాంశ మైన భాగవతం చెబుతారు.
4. నారదుల వారు వ్యాసుడికి చెప్పిన భాగవతం.

118. భాగవతం ఎందుకు పుట్టింది?
జ. పరమాత్మ మీద భక్తి కలిగించడానికి. బ్రహ్మ తత్త్వ ఉపదేశానికి.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

119. అధోక్షజుడు అన్న నామానికి అర్థం ఏమిటి?

జ. అక్షజం అంటే ఇంద్రియ జ్ఞానం, అధః అంటే క్రింద. ఇంద్రియములు క్రిందకి వెళ్ళటం వల్ల కలిగేవాడు అథోక్షజుడు. క్రిందకి వెళ్ళుట అంటే అంతర్ముఖం అవటం.

120. భగవంతుని యందు మనకు ఎటువంటి భక్తి కలగాలి?

జ. అహైతుకీ - నెపము లేని భక్తి.

అప్రతిహతా - అడ్డంకులు లేని భక్తి.

అలాంటి భక్తిని కలిగించే ధర్మమే గొప్ప ధర్మము.

121. అధోక్షజుడైన పరమత్మకి భాగవత గ్రంథంలో నామము ఏమిటి?

జ. వాసుదేవుడు.

122.వాసుదేవ భక్తి వలన కలిగే ప్రయోజనములు ఏమిటి?

జ. వైరాగ్యం మరియు జ్ఞానం.

123.ధర్మ, అర్థ, కామ మోక్షములు, ఈ నాలుగిట్లో దేని ప్రయోజనం ఏమిటి?

జ. ధర్మము అర్థం కోసము కాదు, మోక్షము కోసము.

అర్థం కామ లాభం కోసం కాదు, ధర్మము కోసము.

కామం ఇంద్రియాలను సుఖ పెట్టడం కోసం కాదు, జీవ యాత్ర జరగడం కోసమే.

జీవితం తత్త్వ జిజ్ఞాస, బ్రహ్మ విచారం కోసం.

124.బ్రహ్మము అంటే ఎవరు?

జ. బ్రహ్మ తత్త్వం తెలిసిన వారు అద్వయం బ్రహ్మ జ్ఞానం అంటారు. బ్రహ్మము కేవలం జ్ఞాన స్వరూపుడు. అద్వయం అంటే విచారం చేసిన కొద్దీ ఆయన వేరు, నేను వేరు కాదు అన్న ఎరుక కలుగుతుంది.

125. బ్రహ్మాన్ని ఎన్ని పేర్లతో పిలుస్తారు? అవి ఏమిటి?

జ. మూడు పేర్ల తో పిలుస్తారు. బ్రహ్మమని, పరమాత్ముడని, భగవానుడనీ పేర్లు.

126. బ్రహ్మము, పరమాత్మ అన్న నామములు అర్థం ఏమిటి?

జ. బ్రహ్మము అనగా అన్నింటి కన్నా పెద్ద వస్తువు. ఆయనే అంతటా / అన్నిటి యందు వ్యాపించి ఉన్నది. అంతటా వ్యాపించి ఉన్నా అన్నిటికీ అతీతుడు కనుక పరమాత్మ.

127. భగవానుడు అన్న నామము అర్థం ఏమిటి?

జ. సమగ్ర ప్రపంచాన్ని నడుపగల అధికారం, నడిపే నియమాలు, కీర్తి, నడప గలిగే సంపద, నడిపే జ్ఞానము, మరియు వైరాగ్యం - ఈ ఆరు గుణములే కాక, ఉత్పత్తి - ప్రళయం, జీవుల రాక - పోక, జీవుల బంధము - మోక్షము తెలిసిన వారిని భగవానుడు అంటారు.

128.శ్రద్ధాళువులైన వారికి ఉండవలసిన గుణములు ఏమిటి?

జ. శ్రద్ధాళువుకు జ్ఞానం వైరాగ్యం గట్టిగా ఉండాలి.

129. శ్రద్ధాళువులు ఎలా సాధన చెయ్యాలి?

జ. పుణ్య క్షేత్రాలు దర్శించాలి, సత్ సాంగత్యం చెయ్యాలి, గురువుల దగ్గర శరణు వేడి తదేక చిత్తం తో శ్రవణం-మననం చేస్తూ ఉంటే వాసుదేవుని కథల పై ప్రీతి కలుగుతుంది. ఆ భగవానుడు తమ ఆత్మగా ఉన్న వాడే అని తెలుసుకోవాలి. స్వస్వరూప జ్ఞానం పొందిన వాడే ముక్తుడు.

130. భగవంతుడిని మమ అనుకోవడాన్ని ఏమంటారు?

జ. భక్తి.

131.భగవంతుడిని అహం అనుకోవడాన్ని ఏమంటారు?

జ. జ్ఞానం.

132.భాగవతానికి వాసుదేవ మంత్రానికి అనుబంధం ఏమిటి?

జ. భాగవత గ్రంధం వాసుదేవ విజ్ఞానం. 12 అక్షరాల మంత్రాన్ని విస్తరిస్తే 12 స్కందాల భాగవతం అయినది.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

# భగవంతుడి అవతారాలు

133.భాగవతం చెప్పే రెండు విషయాలు  ఏమిటి?
జ. 1. భగవంతుడి  లీలలు 2. భాగవతుల నడతలు / చరితలు.

134.శ్రవణం, స్మరణ, కీర్తన వేటి క్రియలు?
జ. శ్రవణం: శారీరక క్రియ; స్మరణ: మానసిక క్రియ; కీర్తన: వాచక క్రియ.

135.భగవంతుడు మన కోసం దిగి వచ్చినప్పుడు ఏ గుణం తో అవతరిస్తాడు?
జ. విశుద్ధ సత్వ గుణం.

136.ఉపనిషత్తుల సారంఅయిన గ్రంధం ఏది?
జ. భాగవతం.

137.భాగవతం దేని స్వరూపం?
జ. ప్రస్థానత్రయ స్వరూపం.

138. శ్రవణం, మననం, నిధి ధ్యాసనకి ఉన్న గ్రంధాలు ఏవి?
జ.ఉపనిషత్తులు శ్రవణానికి, బ్రహ్మసూత్రములు మననానికి, భగవద్గీత నిధి ధ్యాసనానికి.

139.ఈ జగత్తు భగవంతుడి అవయవాలు అని చూపే అవతారం పేరు ఏమిటి? అది తలచుకుంటే ఫలితం ఏమిటి?
జ. విశ్వరూప అవతారం.ఇది మొదటి గా ప్రకటింప బడిన అవతారం.
దీనికి మరొక పేరు “శాశ్వత అవతారం”.
ఫలం: మనం చేసే పనులలో, తెలిసి తెలియక చేసిన తప్పుల పాపం తొలగుట.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose



140.సూత మహర్షి చెప్పిన 22 అవతారాలు ఏమిటి? వాటిని వివరించండి?

జ. 1.సనత్ కుమారులు - (కౌమార సర్గం, బ్రహ్మ జ్ఞానం), 2.వరాహ అవతారం -యజ్ఞ అవతారం, 3.ఋషి సర్గం -నారదుఁడు దేవర్షి ,4.నర నారాయణ ( యోగ విద్య తపస్సు ) ధర్ముడు/ మూర్తి కి కలిగారు / తపోనిధాన అవతారం, 5.కపిల మహర్షి ( సిద్ధ అవతారం) (దేవహూతి  కర్దమ  ప్రజాపతి తనయుడు),6.దత్తాత్రేయుడు ( అత్రి అనసూయలకు కలిగాడు ) అలర్కునికి ప్రహ్లాదుడికి బ్రహ్మ విద్య నేర్పాడు ,7.రుచి/ఆకూతి కి కలిగిన యజ్ఞుడు ( స్వాయంభువ మన్వంతరం  రక్షించాడు ), 8.నాభి/ మేరు దేవి కి కలిగిన ఋషభుడు ( పరమహంస అవతారం)అత్యాశ్రమం ( అవధూత ), 9.పృథు మహా రాజు -గోరూపం లో ఉన్న పృథ్విని పితికి ,దివ్య ఔషధములు పొందిన అవతారం ( లోకకళ్యాణం ), 10.మత్స్య,11.కూర్మ,12.ధన్వంతరి,13.మోహిని ,14.నరసింహ ( పరిపూర్ణ అవతారం),15.వామన,16.భార్గవ రామ ,17.వ్యాస మహర్షి,18.శ్రీ రామ అవతారం ( నర దేవత్వం),19/20 బలరామ/ శ్రీ కృష్ణ,21.బుద్ధుడు( రాక్షసులను మోహపరచడానికి),22.కల్కి.

141.ఎప్పుడో జరిగిన అవతారాలు తలచుకుంటే ఇప్పుడు ఏమి ప్రయోజనం?

జ. భక్తి శ్రద్ధలతో ఆ అవతారం తలిస్తే, మన హృదయంలో ఆవిర్భవిస్తుంది .తత్ఫలం సిద్ధిస్తుంది.

142.భగవంతుడి అవతారం అర్థం అవటానికి గురువుగారు చెప్పిన ఉదాహరణాలు?

జ. మన బ్రతుకు అనే పొలాలు పండించుకోవాలంటే ఏ కాలువలో నీరు అయినా ఆ సరస్సుదే, అంటే ఏ అవతారం అయినా ఆ నారాయణుడిదే అనే జ్ఞానం ఉండాలి. సంసారం అనే ప్రవాహంలో మాయ అనే నీటిలో మనం కొట్టుకు పోతూ ఉంటే, భగవంతుడు అవతారం ధరించి, మాయని లొంగ తీసుకుని, తాను

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

ఒక గజ ఈతగాడివలె ఆ ప్రవాహం లో కొట్టుకుపోకుండా, మనల్ని ఒడ్డుకు చేరుస్తాడు. ఒక తల్లి చెయ్యి చాచిన పిల్లవాడిని వంగి ఎత్తుకుని తన స్థాయికి తెస్తుంది. అలాగే  భగవంతుడు, మన చెయ్యి చాపితే, అవతారం స్వీకరించి, చేయూత ఇస్తాడు.

143.శ్రీకృష్ణ పరమాత్మను అర్థం చేసుకోవాలి అనుకుంటే  ఉండవలసిన లక్షణాలు వివరించండి?
జ. 1)కుదురుగా కూర్చోవాలి,2)ప్రపంచాన్ని విస్మరించాలి,3)పరమాత్మయే కావాలి అని ఉండాలి,4)ఒక మానసిక పక్వత రావాలి, 5)సద్గురువు ఉండాలి.

144. భగవానుడు కృష్ణుడైతే, భాగవతం భగవానుడిది అయితే, భాగవతం ఎవరిది?
జ. కృష్ణుడిది.

## శ్రీకృష్ణ నామమే ప్రధాన సాధనం

145.కుమనీషులు అంటే ఎవరు?
జ. నటుడిని గుర్తించక అతను ధరించిన వేషమును నిజమని నమ్మే మూర్ఖులు (పరమాత్మని గుర్తించకుండా ప్రపంచమే నిజం అనుకుని తిరిగేవారు).

146. అనువృత్తి అనగా ఏమి?
జ. నిరంతరమూ, విడవకుండా మనస్సు చేసే పని.


147. వ్యాస భగవానుని శిష్యుల పేర్లు ఏమి?
జ. సుమంత, వైశంపాయన, పైల, జైమిని.

148.పురాణ సంహిత అనగా ఏమి? ఎవరు వ్యాప్తి చేసారు?
జ. వ్యాసులవారు రచించిన 18 మహాపురాణములను 18 ఉప పురాణములను కలిపి పురాణ సంహిత అంటారు. దీనిని సూత మహా ముని వ్యాప్తి చేసారు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

149. వ్యాస మహా భారతాన్ని ఎవరు వ్యాప్తి చేసారు?

జ. వైశంపాయనుడు.



150.కిల స్వభావము అనగా ఏమి?

జ. కొరత, అపూర్ణ స్థితి.

151. నారదులవారు ఎవరి ప్రేరణ వలన వ్యాసుల వారి వద్దకు వచ్చారు?

జ. నారాయణుని ప్రేరణ.

152.వ్యాసుల అపూర్ణస్థితికి, నారదులు కారణము ఏమని వివరించారు?

జ. నీ గ్రంధ రచనలలో ధర్మములో భాగంగా భగవంతుని గురించి చెప్పావు కాని భగవంతుడే ప్రధానముగా చేసి ధర్మాన్ని చెప్పలేదు కావున అదే నీ కొరతకు కారణము.

153.వ్యాస మహర్షిని ఏమి పని చేస్తే తన అవతార ప్రయోజనం పూర్తి అవుతుందని నారదులు తెలియ చేసారు?

జ. పర బ్రహ్మము సంపూర్ణ అవతారముగా వచ్చినప్పటి లీలలను, కధలను అవతార తత్త్వమును రచన చేయడము వలన.

154. "శ్రమయే హవి కేవలం" అను శబ్దం ఎప్పుడు వర్తిస్తుంది?

జ. అన్నింటా ఎవడు ఉన్నాడో ఆ భగవంతుణ్ణి పట్టుకోకుండా ఎన్ని ధర్మాలు, శాస్త్రాలు ఎంత కాలము నేర్చినా అది శ్రమయే హవి కేవలం.

155. ఏ అర్హతలతో వ్యాసులవారు శ్రీమద్భాగవతమును రచించారు?

జ. వేదముల అసలు వస్తువు తెలిసినవాడు, ఇంద్రియ జయము కలిగి అఖండ వైరాగ్యముతో ఉండి "బ్రహ్మ తత్త్వము" ఇది అని నిర్ణయించ గలవాడు, కావుననే రచన చేసారు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

156. సృష్టి, స్థితి, లయ, మూలములను ఏ నామములతో స్మరిస్తాము?
జ. ప్రద్యుమ్నుడు, అనిరుద్ధుడు, సంకర్షణుడు అనియు వీటికి మూలమైన వాడిని "వాసుదేవుడు" అని స్మరిస్తాము.

157.ప్రణవము అనగా ఏమి?
జ. అకార, ఉకార మకార మరియు తురీయము ఈ నాలుగింటి కలయికనే "ఓంకారము" అని ప్రణవము అని అంటారు.

158. చతుర్వ్యూహ రూపములు అనగా ఏమి?
జ. సృష్టి స్థితి లయ మరియు వీటికి అతీతము. ఈ నాల్గింటిని చతుర్వ్యూహము అంటారు. పరమాత్మ సమస్తాన్ని దీనితోనే నడుపుతున్నాడు.

159.మనలో ఎన్ని తత్త్వములు ఉన్నాయి? అవి ఏమిటి?
జ. మనలో 24 తత్త్వాలు ఉన్నాయి అవి పంచ భూతాలు, పంచ తన్మాత్రలు, పంచ కర్మేంద్రియాలు, పంచ జ్ఞానేంద్రియాలు. మరియు అంతఃకరణము లోని మనస్సు బుద్ధి, చిత్తము, అహంకారము.

160.  మనలోని 24 తత్త్వములలతో దేనిని శుద్ధి చేయవలెను?
జ. అంతఃకరణము.

161.ఏ నామాలతో చిత్త అహంకార, మనో బుద్ధులు శుద్ధి అవుతాయి?
జ. ప్రద్యుమ్న, అనిరుద్ధ, సంకర్షణ వాసుదేవ నామములు.

162. శుద్ధి అయిన అంతఃకరణము వలన ఫలితము ఏమి?
జ.అంతరంగమున విష్ణు దర్శనము.

163. ఏ మూర్తి (స్వరూపము) లేని వాడిని ఏవిధముగా ఉపాశించాలి?
జ. మంత్ర మూర్తిగా.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose



164. ఈ చరాచర సృష్టిలో అన్నింటికన్నా దుఃఖ హేతువు ఏది?

జ. భగవంతునితో వియోగము.

165. నారద మహర్షికి లభించిన ముక్తి ఏది?

జ. సగుణ బ్రహ్మ ముక్తి లేదా క్రమ ముక్తి.

166.నారదుల వారి అవతారము ఎన్నోది?

జ. 3వది, ఋషిసర్గము.

167.నారద మహర్షి అవతారము ఎందుకు సృజింపబడినది?

జ. భగవంతుని జ్ఞాన వ్యాప్తికై.

168.వ్యాస మహర్షి శ్రీమద్భాగవతమును ఎవరి ద్వారా వ్యాప్తి జరగాలని తపించాడు?

జ. తన పుత్రుడైన శుకమహర్షి ద్వారా.

169. అవధూత అంటే ఎవరు?

జ. బ్రహ్మమును అనుభవములోనికి తెచ్చుకొని సర్వమూ బ్రహ్మము అనుకొనే వారు.

170. గోదోహనకాలం అంటే ఎమిటి?

జ. ఆవుపాలు పితికేంత సమయం.

171. విరక్తులకు రక్తి పుట్టించేవాడు ఎవరు?

జ. రసస్వరూపుడైన అయిన నారాయణుడు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

# భగవంతుడి దర్శనం

172.కౌరవ నాశనం తరువాత ద్వారకకి వెళ్ళబోతున్న శ్రీకృష్ణుని దగ్గరికి అభిమన్యుని భార్య ఉత్తర దుఃఖితురాలై ఎందుకు వచ్చింది?

జ. వేదన పడుతున్న తన గర్భస్థ శిశువును కాపాడమని.



173. ఉత్తర యొక్క గర్భస్థ శిశువు కి వచ్చిన కష్టమేమిటి?

జ. పాండవ వంశ నాశనము కొరకు అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మాస్త్రం మూలంగా చుట్టూ వచ్చిన జ్వాలల వల్ల ఆ శిశువు వేదన పడుతున్నాడు.

174. ఉత్తర యొక్క గర్భస్థ శిశువు కి పరమాత్మ ఏ విధంగా దర్శనమిచ్చాడు?


జ. అంగుష్ట మాత్ర స్వరూపంతో పరిపూర్ణ అలంకృతుడై శంఖ చక్ర గధా ధారియై మందహాసంతో.

175. బ్రహ్మాస్త్రమునుండి గర్భస్థ శిశువుని భగవానుడు ఏ విధంగా రక్షించాడు?

జ. కౌమోదకి అనే అనే తన గదని తిప్పగానే జ్వాలలన్నీ చల్లారి శిశువు సేదతీరాడు.

176. ఉత్తర గర్భస్థ శిశువు రక్షించబడ్డాక, కుంతిదేవి శ్రీకృష్ణుడిని కోరిన మొదటి కోరిక ఏమిటి? ఎందుకు అలా కోరింది?

జ. తనకి ఆపదలు కలగాలని, ఆ విధంగా భగవత్ స్ఫురణ కలుగునని.



177. శ్రీకృష్ణుడిని కుంతి కోరిన రెండవ కోరిక ఏమిటి?

జ. తన పుత్రులైన పాండవులపైన గాని, తన పుట్టింటి వారైన వృష్ణివంశము నందు గాని తనకి మమకారము లేకుండునట్లు చేయమని.

178. యోగమనగానేమి?

జ. భగవంతుడిని పొందే ఉపాయములకు యోగమని పేరు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

179. యోగక్షేమం వహామ్యహం అంటే ఏమిటి?
జ. ఏ ఉపాయంతో భగవంతుడిని పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నావో దానిని కాపాడి, ఆ ఉపాయం యొక్క ఫలం అందేటట్లు చేసేవాడు గనుక 'యోగక్షేమం వహామ్యహం' అని చెప్పాడు స్వామి.

180. శ్రీకృష్ణుడు ధర్మరాజుతో అంపశయ్యపై ఉన్న భీష్ముని గురించి ఏమి చెప్పాడు?
జ. "మీ వంశానికి ముఖ్యమైనవాడు, మీ అందరికి గురు స్వరూపమైన మహానుభావుడు, నన్నే ధ్యానిస్తూ ఉత్తరాయణ పుణ్య కాలం కోసం అంపశయ్యపై ఎదురుచూస్తూ ఉన్న భీష్ముడి దగ్గరికి వెళ్ళి ధర్మాలు తెలిసుకోవలసినది."



181. శ్రీకృష్ణుడు భీష్మునికి శక్తినిచ్చి, ధర్మరాజుకి ధర్మాన్ని బోధించమనడానికి గల రెండు కారణాలు ఏమిటి?
జ. 1. నేనిచ్చిన శక్తి మూలంగా చెప్పావనే విషయం నీకు తెలుస్తుంది.
2. ధర్మం నా సహజ లక్షణం కావున నువ్వు చెబితే నీకు కీర్తి వస్తుంది.

182. భీష్ముడు శ్రీకృష్ణుని ముంగురులుపై ఉన్న ధూళిని ఏ విధముగా భావించాడు?
జ. బృందావనంలోని గోధూళి 'మైమరిపించి మోక్షమిచ్చేది'గాను, కురుక్షేత్రంలోని అశ్వధూళి 'దష్టులను దునుమాడి కైవలాన్ని ఇచ్చే ఆచార్యరూపం' గాను భావించాడు.

183.శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో ఏఏ ఆయుధాలతో భీష్ముడిమీదకి వెళతాడు?
జ. ఒక పర్యాయం చక్రమును ఆయుధంగాను, మరొక పర్యాయం ములుకోలు తో భీష్ముని మీదకి వెళ్లారు.

184. గాంధారి, దృతరాష్ట్రుడు, విదురుడు మరియు కుంతి తనువులు చాలించిన తరువాత అర్జునుడు ద్వారకకి ఎవరి పిలుపుమేరకు వెళ్లారు?
జ. దారుకుడు ద్వారా శ్రీ కృష్ణుడు పిలువగా వెళ్లారు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

185.ద్వారకనుండి తిరిగి వచ్చిన అర్జునుడు ధర్మరాజుకి ఏ వార్తను తెచ్చారు?
జ. శ్రీకృష్ణ నిర్యాణము.

186.శ్రీకృష్ణ నిర్యాణము తరువాత, అర్జునుడు తన శక్తి గురించి ఏమి తెలుసుకున్నాడు?
జ. తనలోని పరాక్రమమంతా శ్రీకృష్ణుని అనుగ్రహమే.

187. శ్రీకృష్ణ నిర్యాణమును వ్యాసులు ఏవిధముగా వర్ణించారు?
జ. ముల్లుని ముల్లుతో తీసినతరువాత, ఆ ముల్లుని పడేసినట్లు, రాక్షస దేహాలు అనే ముల్లులను తొలగించుటకు, భగవానుడు తనూ ఒక దేహముతో వచ్చి ఆ తరువాత తన శరీరమును త్యజించారు.

188.కలి ఎప్పుడు ఈ భూమి పై ప్రవేశించాడు?
జ. శ్రీకృష్ణపరమాత్మ ఎప్పుడైతే తన పాదమును ఈ భూమి నుండి తీసాడో, అప్పుడు కలి ప్రవేశించాడు.

189.పరీక్షిత్తు అసలు పేరు ఏమిటి?
జ. విష్ణురాతుడు.

190. పరీక్షిత్తు పేరుకి వున్న రెండు అర్థములు ఏమిటి?
జ. 1. పాండవులు పరి క్షీణించిన తరువాత వచ్చినవాడు (భారతం చెప్పిన నిర్వచనం) 2. తల్లి గర్భములో ఉండగా తనని కాపాడిన వాడిగురించి పరీక్షగా చూసినవాడు.

191. పాండవుల ఇంటి ఇల్లాలు కడుపున పుట్టడం ఎందువల్ల మహాపుణ్యం?
జ. ఆ ఇంట్లో నిరంతరము శ్రీ కృష్ణ నామం వినిపిస్తుంది కనుక.

192.ముక్తిని పొందుటకు భాగవత రహస్య వ్యాఖ్యానం ఏమిటి?
జ. భగవదవతార సమయంలో ఏ భావనతో భగవంతుని ఆశ్రయించినా, భావాతీత ముక్తిని పొందుతారు.


Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

193. గర్భవతిని దహృది అని ఎందుకంటారు?

జ. తన భావములు, శిశువు భావములు వ్యక్తపరిచే రెండు హృదయములు గలది.

194. పరీక్షిత్తు గొప్ప సాధకుడు ఏ విధంగా అయ్యాడు?

జ. ఒక్క శ్రవణంలోనే మిగిలిన మనన, కీర్తన, ఆత్మనివేదనాది ఎనిమిదింటిని సాధించి సమాధి స్థితిని చేరుకున్నాడు.



195. విష్ణురాతుడు అనగా అర్థము ఏమిటి?

జ. 1. విష్ణువుద్వారా పొందబడినవాడు 2. విష్ణువుని పొందినవాడు.

196. బ్రహ్మరాతుడు ఎవరు?

జ. శుకమహర్షి.

197. మనిషి జన్మ ఎందుకని రామకృష్ణ పరమహంస చెప్పారు?

జ. భగవంతుడిని పొందడానికి.

198.పరీక్షితుని భార్య ఎవరు?

జ. ఇరావతి.

## గోమాత మరియు వృషభం సంభాషణ, పరీక్షిత్/ విష్ణురాతుడు రాజు పరిపాలన మరియు కలి ప్రభావం



199.పరీక్షిత్ ప్రభువు కలిని నిగ్రహించటానికి వెళ్ళినప్పుడు అక్కడ గోవు, వృషభం చూసాడు. గోవు, వృషభం రూపాలు ఏమిటి?

జ. గోవు- భూదేవి, వృషభం -ధర్మ దేవత.

200.గోమాత- వృషభం మాట్లాడటం ఏమిటి? (పిల్లలు అడిగితే)

జ. చాందోగ్య ఉపనిషద్ లో అనేక విద్యలలో ఇది కూడా ఉంది.

201. జగత్ గురు శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు గోమాతపై చెప్పిన వాక్యం ఏమిటి?
జ. "జననీ పృథ్వీ కామదుఘాస్తే" . జననీ= తల్లి, పృథ్వీ = భూదేవి, కామధు = కోరికలు అన్నీ, ఆస్తి = అయివున్నది = తీర్చగలదు.


202. గోమాత ను భూమితో పోల్చటంలో ఉన్న అర్థం ఏమిటి?
జ. ధర్మం లేక పోతే భూమి ఒట్టి పోతుంది/ సారరహితం. గోవుకు దెబ్బతగిలితే భూమి నాశనం అవుతుంది.

203. గోపూజ అంటే ఏమిటి?
జ. గోపూజ అంటే పసుపు, కుంకుమ, పూలతో దండాలు వేసి పూజచేయడం మాత్రమే కాదు. మనమంతా గోవులకు మంచి ఆహారం, మంచి గోశాల కల్పించి వాటిని కాపాడితే అది పూజ తో సమానం.

204.వృషభం గోవును అడిగిన ప్రశ్నలు? గోమాత చెప్పిన సమాధానం ఏమిటి?
జ. అమ్మ నువ్వు ఎందుకు దుఃఖంగా ఉన్నావు కలి ప్రవేశించింది పాపాత్ములు పాలకులు అవుతున్నారు, రాబోయే దుష్ట జనాలు గురించియా, ప్రకృతి అంత సారరహితం అవుతోందనా,లేక నిన్న మొన్నటి వరుకు తిరిగిన కృష్ణ పరమాత్మ తన పాదాలు తీసాడు అనా అని అడిగిన వృషభానికి, నువ్వు చెప్పినవి అన్ని నిజమే కదా అని గోమాత సమాధానం ఇచ్చింది.

205.రామాయణం కానీ భాగవతం కానీ మథనం (ఉపాసన) ఎలా చేయవచ్చు?
జ. రామ కృష్ణాదుల దివ్య అనంత కల్యాణ గుణములు సదా మననం చేస్తూ ఉపాసన/ సాధన చేయవచ్చు.

206.గోమాతశ్రీ కృష్ణ గుణాలు ఏమని చెప్పింది?
జ. 1. సత్యం 2. శౌచం (అంతర్గత శౌచం, బాహ్య శౌచం), 3.దయ, 4. ఓర్పు, 5. త్యాగం, 6.శాంతి (సహనం), 7.సంతోషం, 8.ఋజుత్వము, 9.శమం (అంతరింద్రియ నిగ్రహం),
10. దమము (ఇంద్రియ నిగ్రహము), 11.తపస్సు,



204 శ్రీ మద్భాగవతము

సత్యం శౌచం దయాక్షాన్తిస్త్యాగః సంతోష ఆర్జవమ్ ।
శమో దమస్తపస్సామ్యం తితిక్షోపరతిః శ్రుతమ్ ॥ 27

జ్ఞానం విరక్తిరైశ్వర్యం శౌర్యం తేజో బలం స్మృతిః ।
స్వాతంత్ర్యం కౌశలం కాన్తిర్ధైర్య మార్దవమేవ చ ॥ 28

ప్రాగల్భ్యం ప్రశ్రయః శీలం సహ ఓజో బలం భగః ।
గాంభీర్యం స్థైరమా స్తిక్యం కీర్తిర్మానోఽనహంకృతిః ॥ 29

ఏతే చాన్యే చ భగవన్ నిత్యా యత్ర మహాగుణాః ।
ప్రార్థ్యా మహత్త్వమిచ్ఛద్భిర్నవియన్తిస్మ కర్హిచిత్ ॥ 30

తేనాహం గుణపాత్రేణ శ్రీనివాసేన సాంప్రతమ్ ।
శోచామి రహితం లోకం పాప్మనా కలినేక్షితమ్ ॥ 31

సత్యము, శౌచము, దయ, క్షమ, త్యాగము, సంతోషము, సరళత, శమము, (మనోనిశ్చలత), దమము (బాహ్యేంద్రియనిగ్రహము) తపస్సు, సమత్వము, తితిక్ష (సరాపరాధసహనము), ఉపరతి (లాభాదులయందు ఉదాసీనత), శాస్త్రవిచారము ,జ్ఞానము, విరక్తి, ఐశ్వర్యము, శౌర్యము, తేజస్సు, బలము, స్మృతి, స్వాతంత్ర్యము, కౌశలము, కాంతి సౌందర్యము, ధైర్యము, మార్దవము, ప్రాగల్భ్యము (ప్రతిభాతిశయము), వినయము, శీలము, మనోధైర్యము, జ్ఞానేంద్రియముల పటుత్వము, కర్మేంద్రియముల పటుత్వము, సౌభాగ్యము,గాంభీర్యము, స్థైర్యము, ఆస్తిక్యము, శ్రద్ధ, కీర్తి, గౌరవము, అహంకారరాహిత్యము - అను నీ గుణములు, ఇంకను విరతములైనవి, మహత్వాభిలాషు లగు సాధువులు వాంఛించు మహద్గుణములు ఎవనియందు నిత్య మక్షయముగ నున్నవో అట్టి సర్వ గుణాశ్రయుడు, శ్రీనివాసుడు నగు హరి ప్రస్తుతము లోకమున అందటిని వదలి వెడలినాడు, పాపాత్ము డగు కలిచే బాధితు లగు జనుల గూర్చి నేను శోకించుచున్నాను.

12.సమభావం, 13.తితిక్ష, 14.ఉపరతి,

15.శ్రుతం (బహుశాస్త్రం జ్ఞానం), 16.జ్ఞానం (బ్రహ్మ శాస్త్రం),
17.వైరాగ్యము, 18.ఐశ్వర్యం, 19.శౌర్యం, 20.తేజస్సు,
21.సామర్ధ్యము, 22.స్మృతి, 23.స్వాతంత్ర్యం,
24.కౌశలం, 25.కాంతి, 26.ధైర్యం, 27.మృదుత్వం,
28.ప్రాగల్భ్యం (గొప్ప ప్రతిభ), 29.ఓజస్సు, 30.వినయం,
31.శీలం, 32 జ్ఞానేంద్రియ పటుత్వం, 33.కర్మేంద్రియ
పటుత్వం, 34.మనోబలం, 35.సౌభాగ్యం 36.గాంభీర్యం,
37.శ్రద్ధ, 38.కీర్తి, 39.స్థైర్యం, 40.గౌరవం, 41.నిరహంకారం, 42.
బలం, 43. సాహసం 44. ఆస్తిక్యము.

207.గోమాత శ్రీకృష్ణ పాద ముద్రలు ఏమి చెప్పింది?
జ. పద్మ, వజ్ర, అంకుశం, ధ్వజము మొదలుగు ముద్రలు.

208.వృషభం నాలుగు పాదాలు ఏవి, ఎలా నశిస్తుంది?
జ. 1) తపస్సు ధర్మ పాలనా –మోహంవల్ల నశిస్తుంది, 2) శౌచం - దుష్ట, దుష్ట సాంగత్యం వల్ల నశిస్తుంది 3) దయ -గర్వం వల్ల నశిస్తుంది, 4) సత్యం.

209.నీచ పురుషుడు రాజలాంఛనాలతో వస్తున్నాడు అంటే దేనికి సంకేతం?
జ. నీచ పురుషులు పాలకులు అవుతారు.

210.నీచ పురుషుడు రాజలాంఛనాలతో వచ్చి ఏమి చేసాడు?
జ. గోవుని, వృషభాన్ని రెండిటిని కర్ర తో కొట్టి తన్నాడు.

211.నీచ పురుషుడు చేసిన పనికి పరిక్షిత్ రాజు ఏమి చేసాడు దీని నుంచి మనంకి ఇచ్చిన సందేశం?
జ. పరిక్షిత్ రాజు ధనస్సుకు బాణం సంధిస్తున్నాడు. రాజు అన్న వాడు గోవును, వృషభం (ధర్మం బాధ పెట్టిన వారిని నియంత్ర చేయాలి.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose


212.నీచ పురుషుడు ఎవరు?
జ. కలి.

213.కలి ఎందుకు వచ్చాడు? పరిక్షిత్ రాజు సమాధానం ఏమిటి?
జ. కలి: శ్రీ కృష్ణుడు చెప్పిన విధముగానే నేను వచ్చాను అన్నాడు ఇది నా కాలం, శ్రీకృష్ణుడు పాదాలు ఉండటం చేత ఇన్ని రోజులు రాలేదు ఇంత కాలం. పరీక్షిన్మహారాజు: రాజుకనుక నా పరిపాలనలో ఉండటానికి వీలులేదు అన్నాడు.

214.కలి చెప్పిన దానికి పరిక్షిత్ రాజు సమాధానం ఏమిటి?
జ. నేను రాజును కనుక నా పరిపాలనలో ఉండటానికి వీలులేదు అన్నాడు.

215.పరిక్షిత్ రాజు కలికి ఎన్ని చోట్లు ఉండమన్నాడు? అవి ఏమి?
జ. ఐదు స్థానాలు. 1. జూదం, 2.మద్యపానం, 3. స్త్రీల యెడల కాముక దృష్టితో చూసే చోటు, 4. ప్రాణివధ. కలి ఇంకా అర్థించగా ఐదవ స్థానంగా సువర్ణాన్ని అనుగ్రహించాడు. ఆ సువర్ణం కారణంగా అసత్యం, మదం, కామం, హింస, వైరం.

216.గురువు గారు కలి స్థానాల్లో అప్పుడు స్త్రీలు గురించి మనకి ఇచ్చిన సందేశం ఏమిటి?
జ. స్త్రీని మాతృ భావన తో చుడాలి. మనం ఆచరిస్తూ మన భావితరానికి చెప్పాలి.



217.పరీక్షిత్ రాజు క్రూరమృగాల వేటకు ఎందుకు వెళ్ళారు?
జ.   ప్రజల రక్షణ కోసం మరియు కలిని నిగ్రహించటానికి.

218.పరీక్షిత్ రాజు దప్పిక వేసి ఎక్కడకి వెళ్ళాడు?
జ. శమీక ఋషి ఆశ్రమమునకు వెళ్లారు.

219.శమీక ఋషి ఏ స్థితిలో ఉన్నారు?
జ. శమీక ఋషి సమాధి స్థితి (బాహ్య స్పృహ లేదు) లో ఉన్నారు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

220.పరీక్షిత్ రాజు శమీక ఋషి పలకలేదు అని ఏమి చేసారు?
జ. పలకలేదు అని పక్కన పడిఉన్న చచ్చిన పామును ఋషి మెడలో వేసి వెళ్ళిపోయాడు రాజు.

221. పరీక్షిత్ రాజు   చచ్చిన పామును ఋషి మెడలో వేయటం వెనుక ఆంతర్యము ఏమిటి?
జ. కలి ప్రభావం చూపింది అంతే కానీ ప్రమాదం (స్వభావం) కాదు. పండుపై బురద లాగా- ప్రభావం. పండులో పుచ్చులా/ కుళ్ళిపోతే- స్వభావం.

222.శమీక ఋషి కుమారుడు ఎవరు ఆ సమయంలో ఎక్కడ ఉన్నారు?
జ. శృంగి. కౌశికి నది లో స్నానం చేస్తున్నాడు.

223.శృంగి ఇతర పిల్లల ద్వారా తన తండ్రిపై రాజు చేసిన వృత్తాంతం విన్న తర్వాత ఏమి చేసాడు?
జ. తపశ్శక్తి తో వాగ్వజ్రం విసిరాడు- ఏ రాజైతే తన తండ్రి పైన చచ్చిన పామును వేశాడో ఆరాజు తక్షకుడు అనే సర్పము కాటుకు వారం రోజులో మరణిస్తాడు అని అన్నారు.

224.శృంగి ద్వారా శమీకుడు తనపై పరీక్షిత్ రాజు చేసిన పనికి మరియు కొడుకు చేసిన పనికి ఏమి అన్నారు?
జ. రాజు చేసిన పని తప్పు కానే కాదు. నువ్వు ఇచ్చిన శాపం అది పెద్ద అపచారం చేసావు .ఇవాళ ప్రశాంతంగా జ్ఞానం, జపం, సాధన   చేసుకుంటున్నాము అంటే రాజు క్షేమంగా పరిపాల చేస్తున్నాడు కనుకనే. రాజు లేక అరాచకం ఏర్పడుతుంది   అధర్మపరులు ధర్మపరులపై అరాచకం చేస్తారు, దేశం క్షోభిస్తుంది.  అందుకు మహానుభావడైన మన రాజుకి వెంటనే ఈ వార్త చెప్పు వారు పరిహారం చేసుకుంటారు.

225.పరీక్షిత్ రాజు రాజ్యానికి వెళ్లి ఏమి చేసారు?
జ. తాను చేసిన తప్పుకి తీవ్ర పశ్చాత్తాపపడి ఆ పాపం నన్ను దహించాలి కానీ నా పుత్రులు, వంశం పైన ప్రభావం ఉండకూడదు అని కోరుకుని తన కొడుకు పట్టాభిషేకం చేసి, గంగా తీరములో ప్రాయశ్చిత్తము చేయాలి అని నిర్ణయంచుకున్నారు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

226.పరీక్షిత్ రాజు కొడుకు పేరు ఏమిటి?
జ. జనమేజేయుడు.

227.పరీక్షిత్ రాజు ప్రాయశ్చిత్తము ఎక్కడ చేయాలి అని నిర్ణయించుకున్నారు?
జ. గంగా తీరములో.

228.పరీక్షిత్ రాజు ప్రాయశ్చిత్తము చేసుకొనుటకు ఎక్కడకు వెళ్లారు, అక్కడ ఏ వార్త విన్నారు
జ. గంగా నదికి వెళ్ళాడు. శృంగి ఇచ్చిన శాపం గురించి తెలిసింది.

229.పరీక్షిత్ రాజు శాపం గురించి తెలిసాక ఏమి అన్నారు?
జ. ఏడురోజుల్లో పోతాడు కనుక తన నామసార్ధకం చేసుకోవాలి అనుకున్నాడు - విష్ణురాతుడు (విష్ణువును పొందాలి అని).

230.పరీక్షిత్ రాజు మరణిస్తాడు అని తెలిసి తాను చేసిన పని నుంచి మనం ఏమి నేర్చుకోవాలి?
జ. పాముకాటు నుండి తప్పిచుకోవచ్చు కానీ మృత్యువు నుంచి తప్పిచోకోలేము. కాలం లో ఉన్నంత కాలం కాలసర్పం కాటువేస్తుంది. జననము మరణము, రెండు కాలసర్పము లాంటివే. పరమాత్ముడుని ఎలా పొందాలి అని తెలుసుకోవాలి.

231. ఒక జీవి మరణిస్తున్నాడు అని తెలుస్తే ఏమి చేయాలి?
జ. మృత్యువు వస్తుంది అంటే మృత్యువు ధ్యానం కాదు అమృతాన్ని ధ్యానం చేయాలి. మరణిస్తున్న వారిని ఒక తులసి కోట చోట పెట్టి, దానములు చేయించి, భగవంతుని స్మరణ, ధ్యానము జరిగేలా చూడాలి.

232.పరీక్షిత్ రాజు శాపం గురించి తెలిసాక ఏమి చేసారు?
జ. మఠం వేసుకొని గోవింద స్మరణ చేసాడు.

233.పరీక్షిత్ రాజు ధ్యానంలో కూర్చోగా ఏమి జరిగింది?
జ. ఆ సమయంలో 1)అత్రి , 2)వశిష్ఠుడు, 3)చ్యవనుడు, 4)శరద్వతుడు, 5)అరిష్టనేమి,6) భృగువు, 7)అంగీరసుడు, 8)పరాశరుడు, 9)విశ్వమిత్రుడు,10) పరశురాముడు, 11)ఉతధ్యుడు,

12)ఇంద్రప్రమదుడు, 13) సుబాహువు ,14) మేధాతిధి, 15) దేవలుడు, 16) ఆర్ష్టిషేణుడు ,17) భరద్వాజుడు, 18) గౌతముడు, 19)పిప్పలాదుడు, 20) మైత్రేయుడు,21) ఔర్వుడు,22) కవషుడు, 23) అగస్త్యుడు, 24)వేదవ్యాసుడు, 25) నారదుడు ,మొదలగు ఋషులు బ్రహ్మర్షులు దేవర్షులు రాజర్షులు కాండర్షులు అక్కడకి వచ్చారు వారందరినీ సాదరంగా ఆహ్వానించి పూజించి ఉచితాసనములు ఇచ్చిసత్కరించాడు.

అత్రిర్వశిష్ఠశ్చ్యవనః శరద్వా -
నరిష్టనేమిర్భృగురంగిరాశ్చ ।
పరాశరో గాధిసుతోऽథ రామ
ఉతథ్య ఇన్ద్రప్రమదః సుబాహుః ॥ 9

అత్రి, వశిష్ఠుడు, చ్యవనుడు, శరద్వతుడు, అరిష్టనేమి, భృగువు, అంగిరసుడు, పరాశరుడు, గాధిసుతుడు (విశ్వామిత్రుడు), పరశురాముడు, ఉతథ్యుడు, ఇంద్రప్రమదుడు, సుబాహువు.

పందొమ్మిదవ అధ్యాయము 237

మేధాతిథిర్దేవల ఆర్ష్టిషేణో
భరద్వాజో గౌతమః పిప్పలాదః ।
మైత్రేయ ఔర్వః కవషః కుంభయోని -
ర్ద్వైపాయనో భగవాన్ నారదశ్చ ॥ 10

మేధాతిథి. దేవలుడు, ఆర్ష్టిషేణుడు, భరద్వాజుడు, గౌతముడు, పిప్పలాదుడు, మైత్రేయుడు, ఔర్వుడు, కవషుడు, అగస్త్యుడు, వేదవ్యాసుడు, నారదుడు.

అన్యే చ దేవర్షి మహర్షి వర్యా
రాజర్షి వర్యా అరుణాదయశ్చ
నానార్షేయప్రవరాన్ సమేతా -
నభ్యర్చ్య రాజా శిరసా వవన్దే ॥ 11

ఇతరులైన దేవర్షులు, మహర్షులు, రాజర్షులు, అరుణుడు మున్నగు కాండర్షులు అచటి కేతెంచిరి, ఋషిశ్రేష్ఠు లందఱిని దర్శించి వారిని యథావిధిగ పూజించి, పరీక్షిత్తు శిరస్సుతో వారికి నమస్కరించెను.

234.పరీక్షిత్ రాజు, ఋషులని చూసి ఏమి అన్నారు?

జ. మీ అనుగ్రహం వల్ల నేను తరించాలి. నాలాంటి పాపాత్ముడిపైన కూడా దయచూపించటానికి వచ్చారా! రాజ మదంతో మహాత్ముని అవమానించినా, నా పైన దయతోవచ్చారు అంటే నేను కృష్ణపరమాత్మ ఎవరికీ ఆత్మీయుడో వారి ఇంటిలో పుట్టినందుకు వచ్చారు.

235.ఋషులు పరీక్షిత్ రాజు ఏమాటలకు దుఖించారు?

జ. పరమాత్ముడుని ఏడు రోజులలో ఎలా పొందాలి, నాకు సాధన ఏది అన్నప్పుడు.

236.ఋషులు పరీక్షిత్ రాజు మరణించిన తర్వాత ఎక్కడికి వెళ్తారు అన్నారు? ఎందుకు?
జ. ధర్మపదం లో నడిచావు ఎల్లప్పుడూ కృష్ణ స్పృహ ఉంది. నువ్వు భాగవత ప్రధానుడవు నువ్వు నీ ప్రాణము పోయిన తరువాత కళేబరం విడిచిపెట్టాక త్రిగుణాతీత స్థితి, విశోఖం ఉండని స్థితికి వెళ్తావు. అలా చెప్పి అది జరిగేవరకూ తాము అక్కడే ఉందాం అనుకున్నారు.



237.పరీక్షిత్ రాజు ఋషులను ఏమి ప్రశ్న వేసాడు?
జ. మరణించబోయేవారు చేయవలిసిన కర్త్యవం ఏమిటి.

238.ఋషులతో మాట్లాడుతున్న పరీక్షిత్ రాజుకి ఏమి దృశ్యంకనిపించింది?
జ. 16 ఏండ్లు వయసులో ఉన్న అనుక్షణం అంతర్ముఖంగా, పరబ్రహ్మ స్వరూపాన్ని చూసి పరవశించిన హృదయంతో బాహ్యప్రపంచ స్పృహ, దేహ స్పృహ లేని శుకమహర్షి ని చూసారు.

239.శుకమహర్షి ని చూసి పరీక్షిత్ రాజు ఏమి చేసారు?
జ. సాష్టాంగ నమస్కారం చేసారు.


240.శుక మహర్షితో ''భగవంతుడిని పొందటానికి తనకి ఏడు రోజులే ఉంది పొందగలనా" అని పరీక్షిత్ మహారాజు అడగగా, శుకులవారు ఏమని సమాధానం ఇచ్చారు?
జ. అబ్బో ఏడు రోజులు ఉందా (చాలా ఎక్కువ అనే భావనాతో).

241. శుక మహర్షి భగవంతుడిని అతి త్వరగా పరమాత్మని పొందిన నిదర్శనంగా ఎవరి గురించి చెప్పారు?
జ. ఖట్వాజ్ఞ మహారాజు

242.దేవతలకి రాక్షసులపై యుద్ధంలో సహాయం చేసిన ఖట్వాజ్ఞ మహారాజు, దేవతలు వరం అడగమనగా ఏమి అడిగారు? దేవతలు ఏమి చెప్పారు?
జ. తన ఆయుష్షు ఎంత అని అడిగారు, మరి కొన్ని ఘడియలు మాత్రమే అని చెప్పారు

243.మరణం ఆసన్నం అయింది అని తెలిసిన తర్వాత ఖట్వాజ్ఞ మహారాజు ఏమి చేసారు?

జ. భూలోకానికి వచ్చి కొడుక్కి రాజ్యం ఇచ్చి భగవంతుడిని తలుచుకుంటూ ముక్తిపొందాడు.




244.ఖట్వాజ్ఞ మహారాజు ఎంతసేపటిలో ముక్తి పొందారు?

జ. ముహూర్తకాలం (రెండు ఘడియలు) 48 mins.

245.గురువు గారు పరీక్షిత్ రాజు జీవితం నుంచి మనం గ్రహించాల్సింది ఏమిటి అని చెప్పారు?

జ. జీవిత లక్ష్యము పరమాత్మను పొందటం. భగవంతుడే కావాలి అనుకుంటే భగవంతుడు గురువును పంపిస్తాడు. ఆ గురువుని పట్టుకొని మనం తరించాలి.

246.శుకమహర్షి తానూ రాగానే చేసిన పని ఏమిటి?

జ. భరోసా (assurance) మనస్సులో ఉన్న భయాన్ని తీసివేశారు.

247.బ్రహ్మ జ్ఞాని అయన శుకమహర్షి పరీక్షిత్ రాజుకు భాగవతం ఎందుకు చెప్పారు?

జ. భాగవతం అంటే బ్రహ్మమును తెలుసుకోవటం. అది విని మోక్షం పొందే యోగ్యం పరీక్షిత్ రాజుకు ఉంది.

248.21 వ శతాబ్దం లో ఋషి ఋణం మరియు గోసేవ ఎలా చేయచ్చు?

జ. డా బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు స్థాపించిన ఋషిపీఠం ద్వారా.

## శుక యోగీంద్రులు మరియు పరీక్షిత్ సంభాషణ - మోక్ష సాధన

249.మరణానికి సంసిద్ధుడైన మానవునికి మోక్షం కావలి అంటే, ఏమి చేయాలి, ఏది జపించాలి, ఏది స్మరించాలి, ఏది ఆశ్రయించాలి?

జ. భగవానుడు అయిన శ్రీ హరి నే స్మరించాలి, జపించాలి, ఆశ్రయించాలి.

Copyright@gurujnanam.org
Disclaimer: This document is not for commercial purpose

250. పరమ విరక్తులకు కూడ రక్తి పుట్టించేది ఎమిటి?
జ. శ్రీ కృష్ణ లీలామృతము.

251. శుక యోగీంద్రులు పరీక్షిత్ ని ఏమని పొగిడారు?
జ. మహా పారిషీకుడు అని పొగిడారు.

252. శ్రీ కృష్ణ కథలు వినే వారు ఎన్ని రకాలు, వారు ఎవరు?
జ. మూడు రకాల వారు వింటారు. జీవన్ముక్తులు/ జ్ఞానులు, ముముక్షువులు/జిజ్ఞాసువులు, భోగ లాలసులు.

253.అన్నిటికంటే ఉత్తమ సాధనము ఏది?
జ. హరి కీర్తన.

254.ముముక్షువులు అంటే ఎవరు?
జ. ప్రాపంచిక విషయములు నిస్సారము అని, వివేకముతో గ్రహించి వాటి యెడల వైరాగ్యం కలిగిన వారు.

255.అసలైన అభయ స్థానం ఏమిటి?
జ.మోక్షము.

256. భాగవతం ఇవ్వగలిగిన నాలుగు పరమార్థాలు ఎమిటి?
జ. ధర్మ, అర్థ, కామ, మోక్షములు.

257.వివిదిష అని ఎవరిని అంటారు?
జ. బ్రహ్మము, ఆత్మ గురించి తెలుసుకోవాలని అనుకునేవానిని వివిదిష అంటారు.

258.నిజమైన భాగవతుని లక్షణము ఎమిటి?
జ. నేను భగవంతునివాడను అని అనుకొని, నిరంతరము భగవంతుడినే తలంచుకొనుట.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

259.నారాయణీయం ఎవరు రచించారు?

జ.నారాయణ భట్టాద్రి.

260.నారాణీయం ఎక్కడ రచించబడినది?

జ. కేరళ లో గురువాయురప్ప క్షేత్రం.

261.మహాభారతం లో చెప్ప బడిన ఆద్య అవతారం ఎది?

జ. హయగ్రీవ అవతారము.



262. హయగ్రీవ అవతారము లోని తత్త్వం ఏమిటి?

జ. ఛందస్సు, యజ్ఞం, సకల దేవతా స్వరూపము.

263. హయగ్రీవ అవతారం లో స్వామి ఊపిరి ఎమిటి?

జ. వేద మంత్రాలు.

264. భగవంతుని అవతారాలు ఎన్ని ?

జ. అనంతము. భూమి పై ఉన్న ధూళి కణాలనైనా లెక్కపెట్టచ్చు కాని, భగవానుని అవతారములు లెక్కపెట్టలేరు (హరి అనంత్ హరి కథా అనంత్).

265.సర్వ అవతారాలకి బీజము వంటి అవతారము ఏది?

జ. విరాట్ రూపం/విశ్వ రూపం.

266.సృష్టి కి ముందు, తనకి మూలం ఎవరో తెలుసుకోవటానికి బ్రహ్మ దేవుడు ఏమి చేసారు?

జ. తపస్సు.

267.భగవదనుగ్రహానికి ప్రధానమైన సాధన ఎమిటి?

జ. తపస్సు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

268. సర్వదా మన హితము కోరే సఖుడు ఎవరు?

జ. భగవానుడు మాత్రమే.

## చతుశ్శ్లోకీ భాగవతము

269. భాగవతము మొదటిసారి ఎవరు ఎవరికి ఉపదేశించారు?

జ. నారాయణుడు బ్రహ్మకు మొత్తం భాగవతాన్ని నాలుగు శ్లోకాలలో ఉపదేశించేరు.



270.చతుశ్శ్లోకీ భాగవతము ఎవరు ఎవరికీ చెప్పారు?

జ. నారాయణుడు బ్రహ్మకు చెప్పారు.

271. మొదటి శ్లోకం భావం ఏమిటి?

జ. మొదటి శ్లోకంలో బ్రహ్మం గురించి చెప్పారు.

272. రెండవ శ్లోకం భావం ఏమిటి?

జ. రెండవ శ్లోకంలో మాయ గురించి చెప్పారు.

273. మూడవ శ్లోకం భావం ఏమిటి?

జ. మూడవ శ్లోకంలో అన్నింటిలోనూ నేను ఉన్నాను, వేటిలోనూ నేను లేను అని చెప్పారు.

274.నాలుగవ శ్లోకం భావం ఏమిటి?

జ. నాలుగవ శ్లోకంలో ఇంత మాత్రం తెలుసుకుంటే చాలు అన్నారు.

275.భాగవతము ఎన్ని లక్షణాలలో ఉంది? అవి ఏమిటి?

జ. పది లక్షణాలలో. అవి సర్గము, విసర్గము, స్థానము, పోషణము, మన్వంతరములు, ఊతులు, ఈశాను కథలు, నిరోధము, ముక్తి, ఆశ్రయము.

276.సర్గము అనగా ఏమి?

జ. సృష్టి పరమాత్మ నుండి కలగడం.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

277. విసర్గము అనగా ఏమి?

జ. బ్రహ్మ ఈ సృష్టిని రకరకాలుగా విస్తరించడం.

278.స్థానము అనగా ఏమి?

జ. జగత్తులో పెట్టిన మర్యాదలు దెబ్బ తినకుండా కాపాడడం.

279.పోషణము అనగా ఏమి?

జ. లోకాలని రక్షించడం కోసం భగవంతుడు చూపే అనుగ్రహం. ముఖ్యంగా భక్తులని కాపాడడం కోసం చూపించే అనుగ్రహం.

280.మన్వంతరములు అనగా ఏమి?

జ. మనువుల కాలములు.

281. ఊతులు అనగా ఏమి?

జ. మన్వంతరములలో జీవులను వారి కర్మ వాసనలబట్టి నడిపించడం.

282.ఈశాను కథలు అనగా ఏమి?

జ. మన్వంతరములలో భగవానుడి వివిధ అవతారములు.

283. నిరోధము అనగా ఏమి?

జ. నడుస్తున్న సృష్టి / ప్రపంచాన్ని ఆపడం.

284.ముక్తి అనగా ఏమి?

జ. యోగ్యులు ఎవరో వారికి ముక్తి ఇస్తాడు. వాళ్ళకి మళ్ళీ జన్మ ఉండదు. సృష్టికి ముక్తి లేదు, సమూహానికి ముక్తి లేదు, యోగ్యుడికే ముక్తి.

285.ఆశ్రయము అనగా ఏమి?

జ. సర్గము, విసర్గము, స్థానము, పోషణము, మన్వంతరములు, యూతులు, ఇషాను కథలు, నిరోధము, ముక్తి ఎవరిని ఆశ్రయించుకుని జరుగుతున్నాయో అదే ఆశ్రయము.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

# చతుశ్శ్లోకీ (శ్లోకము-భావం/అర్ధం /తాత్పర్యం - గురువుగారి వాక్కులలో)

◈ వినాయక్ కర్ర, గురుభ్యోనమః విద్యార్థి. ◈

ఉపోద్ఘాత శ్లోకము 1: "జ్ఞానం పరమగుహ్యం మే యద్విజ్ఞాన సమన్వితమ్
సరహస్యం తదంగం చ గృహాణ గదితం మయా"

నేను ఇప్పుడు చెప్తున్నది పరమ గుహ్యమైన, అత్యంత రహస్యమైన జ్ఞానము. రహస్యం అంటే భౌతికమైన ఇంద్రియాలలతో, దాన్ని అంటిపెట్టుకున్న బుద్ధితో తెలుసుకోలేనిది. నూతిలోని కప్ప సముద్రాన్ని చూడలేదు. బుద్ధి, ఇంద్రియాలతో పట్టుకునే దాన్ని ప్రకట శాస్త్రం అంటారు (మెటీరియల్ సైన్స్). ఇంద్రియాలతో తెలుసుకోలేనిది, తపస్సుతోనే తెలియబడేది ఏదో అదే మన ఋషులు తెలుసుకున్నది దాన్ని పరమ గుహ్యం అంటారు. జ్ఞానము అనుభవానికి వస్తే అదే విజ్ఞానం, అది కూడా చెప్తాను. దానిలో అసలు మర్మం చెప్తాను. దాని ప్రక్రియలేమిటో కూడా చెప్తాను, ఇది నువ్వు స్వీకరించు అన్నారు. ఇక్కడ నారాయణుడు ''విను'' అనలేదు, స్వీకరించు అన్నారు. అనగా ఇష్టమైన విషయాన్ని స్వీకరిస్తాము.

ఉపోద్ఘాత శ్లోకము 2: "యావానహం యథా భావో యద్రూపగుణకర్మకః,
తథైవ తత్త్వవిజ్ఞానమస్తు తే మదనుగ్రహాత్' '

నేను ఎలాంటివాడిని (నిర్గుణుడిని), నా ఉనికి ఎలాంటిది (సత్ చిత్), నా రూపం, గుణాలేమిటి (నామ, రూపాలు), నా చేష్టలేమిటి (లీలలు) చెప్తాను. ఇదే భాగవతం. నా అనుగ్రహం వల్ల నీకు యదార్ధ జ్ఞానం అనుభవానికి వచ్చు గాక. భగవద్ అనుగ్రహం లేనప్పుడు జ్ఞానం రాదు. శివ పురాణము లో సనత్ కుమారుడు నారదునితో అన్నింటి కంటే ప్రసాద యోగం (అనుగ్రహ యోగం) గొప్పది అన్నాడు.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

చతుశ్శ్లోకీ భాగవతం – 1: "అహం ఏవాసమేవాగ్రే నాన్యద్యత్సదసత్పరం
పశ్చాదహం యదేతచ్చ యోఽవశిష్యేత సోఽస్మ్యహం"

మొదటి శ్లోకం లో బ్రహ్మం గురుంచి చెప్పారు. ''సృష్టికి మొదట నేను మాత్రమే ఉన్నాను. కార్య కారణాత్మకమైన సృష్టి కూడా లేదు. నా సంకల్పం చేత మాయా సృష్టి ఏర్పడింది. అందులోనూ నేనే ఉన్నాను.సృష్టి లయమైన తర్వాత కూడా నేనే ఉన్నాను'' అన్నారు పరమాత్మ. అందుకు అయన మీదనే దృష్టి ఉండాలి. మరి సృష్టి కనపడుతోంది కదా, అంటే, ఇది రెండు కారణాల వల్ల, ఒకటి అసలు కనపడకపోవడం, రెండు ఇంకోలా కనపడడం. దీన్నే మాయ అంటారు.

చతుశ్శ్లోకీ భాగవతం – 2: "ఋత్తేఽర్థం యత్ప్రతీయేత న ప్రతీయేత చాత్మని
తద్విద్యాదాత్మనో మాయాం యథాఽఽభాసో యథా తమః"

రెండో శ్లోకం లో మాయ గురుంచి చెప్పారు. స్వతంత్రమైన వస్తువు లేకపోయినా ఉన్నట్టు కనపడడం ఒకటి. అసలు తెలియకుండా ఉండడం ఒకటి. ఈ రెండూ మాయ వలన కలిగిన దోషములు. ఇంద్ర జాలం లో పడిపోయి ఇంద్ర జాలికుడిని గుర్తించనట్లు, మనము మాయ లో పడి పోయాం. ఇంకో ఇంద్రజాలికుడు, ఈ ఇంద్ర జాలికుడిని గుర్తించినట్లు, జీవన్ముక్తులు ఈ మాయ ని తెలుసుకుంటారు.

చతుశ్శ్లోకీ భాగవతం – 3: "యథా మహాన్తి భూతాని భూతేషుచ్చావచేష్వను
ప్రవిష్టాన్యప్రవిష్టాని తథా తేషు నతేష్వహమ్"

మూడవ శ్లోకం లో అన్నింటిలోనూ నేను ఉన్నాను, వేటిలోనూ నేను లేను అని చెప్పారు. అన్నింటిలోనూ నేను ఉన్నాను, వేటిలోనూ నేను లేను. ఇదొక్కటి తెలుసుకో చాలు. నువ్వు చూస్తున్న ప్రాపంచిక కార్యాలలో అన్నింటిలోనూ నేను ఉన్నాను. నేను వేటిలోనూ లేను అని తెలుసుకో. గీతలో కూడా ఇదే చెప్పేరు. "మయా తథా మిదం సర్వం జగత్ అవ్యక్త మూర్తిన మస్థాని సర్వ భూతాని న చాహం తేష్వవస్థితః" . కుండలో గాలి ఉంది, కర్పూరం ఉంది. గాలి కుండలో ఉందని పరిమితి చేసి, కర్పూరం వాసన అంటకడతాం, కానీ కుండా పగిలాక గాలి ఎక్కడ వెళుతుంది? అక్కడే ఉంటుంది. ఆ కర్పూరం లక్షణం గాలిది కాదు, ఇది తెలుసుకో. కుండ శరీరం, మనసు కర్పూరం, గాలి ఆత్మ.

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

చతుశ్శ్లోకీ భాగవతం – 4: "ఏతావదేవ జిజ్ఞాస్యం తత్త్వ జిజ్ఞాసునాఽఽత్మనః
అన్వయవ్యతిరేకాభ్యాం యత్స్యాత్సర్వత్ర సర్వదా"

నాలుగవ శ్లోకం లో ఏది తెలుసుకుంటే చాలో అది చెప్పారు.
ఇంత మాత్రం తెలుసుకుంటే చాలు అన్నాడు. స్థూలం పట్టుకున్నంత వరకు తెలీదు. మనసు, బుద్ధులు కూడా స్థూలం లోకే వస్తాయి, శరీరం కంటే కొంచం సూక్ష్మం అంతే. సూక్ష్మం ఆయిన ఆత్మని తెలుసుకోవాలి. ఇదే సూక్ష్మం లో మోక్షం. బాగా తపస్సు చెయ్యాలి (ఇంద్రియాల్ని నిగ్రహించుకోవాలి, మొహాన్ని జయించాలి). ఆయన పాదాలు పట్టుకుని ఈ జ్ఞానం కలిగించవయ్యా అనాలి. స్వస్వరూపం తెలుసుకోవాలనుకునే వాడు ఇది తెలుసుకుంటే చాలు. భక్తి లో భగవంతుడు అంటారు, జ్ఞానం లో ఆత్మ అంటారు, అదే తేడా అన్నారు,
రామకృష్ణ పరమహంస.

ఫల స్తుతి శ్లోకం-1: "ఏతన్మతం సమాతిష్ఠ పరమేణ సమాధినా
భవాన్కల్పవికల్పేషు న విముహ్యతి కర్హిచిత్"

ఇప్పుడు నేను చెప్పినట్లు అలానే ఉండు. నేను చెప్పిన జ్ఞానం నందు బుద్ధిని సంపూర్ణంగ నిరంతరము పెట్టు. అనుగ్రహం వల్ల అర్ధం అయినది సాధన వల్ల నిలబెట్టుకో. దీనియందు స్థిరంగా ఉంటె అప్పుడు కల్ప వికల్పాలలో నీకు మొహం కలగదు. బ్రహ్మ దేవుడి బుద్ధినే మార్చేశాడు భగవంతుడు. ఇదొక్కటి బోధపడితే చాలు. ఇదే "ధీయోయోనః ప్రచోదయాత్" . ఇది కలిగేవరకు పుడుతూనే ఉండాలి. ఇది కలిగించమని ప్రార్థిస్తూ ఉండాలి.

ఈ నాలుగు శ్లోకాలే భాగవతం అని అర్ధం.

https://www.youtube.com/watch?v=96iEErjWJP8&list=PLBB64oZyWpq4Yusji9RdtQwsPzAxu5BSv&index=9

Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose

# శ్రీ గురువు గారి ఆశీస్సులతో

# Contributors of Sri Bhagvatham CD#1 –Oct 2018

| | | |
|---|---|---|
| 1 | Rajeshwari Medicherla | California |
| 2 | Durga Mahavadi | North Carolina |
| 3 | Venkatesh Rachapudi | California |
| 4 | Lalita Vuppuluri | United Kingdom |
| 5 | Sivaji Gogineni | Virginia |
| 6 | Raghu Chitta | California |
| 7 | Sai Varanasi | New York |
| 8 | Siri | California |
| 9 | Balu Prasad | California |
| 10 | Pavan Cherukuri | Virginia |
| 11 | Aparna Vallury | North Carolina |
| 12 | Vinayak Karra | California |

సర్వం శ్రీకృష్ణచరణారవిందార్పణమస్తు



Copyright@gurujnanam.org Disclaimer: This document is not for commercial purpose